www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక



అక్రమాలపై మున్సిపల్ అధికారులకు
అంతప్రేమ ఏదుకు?
3

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 204 | మంగళవారం | 17 - 12 - 2024 | ఎడిటర్ : పి. జయరాం | పేజిలు : 8 | వెల : 4

## అమిత్ షా నీకు చేతగాకుంటే చెప్పు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : కేంద్ర హెూంమంత్రి అమిత్ షాకు ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ సవాల్ విసిరారు. ఢిల్లీని మేనేజ్ చేయడం నీకు చేతగాకపోతే ఆ విషయాన్ని బహిరంగంగా ఒప్పుకోవాలని అన్నారు. నగరంలోని 1.25 కోట్ల సోదరీమణులు ఆ సంగతి 2

## త్వరలో పెను ముప్పు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : దేశంలో వ్యర్థ జలాల గురించి థింక్ ట్యాంక్ సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ నివేదిక కీలక విషయాలను ప్రకటించింది. దీని ప్రకారం దేశంలో వ్యర్థ జలాలన్నింటినీ శుద్ధి చేసి తిరిగి వాడితే దేశ 2

# మాజీ సీఎంకు ఝలక్



- విద్యుత్తు కొనుగోళ్లు, ఒప్పందాల షాక్
- కరెంటుపై జస్టిస్ లోకూర్ నివేదికకు క్యాబినెట్ ఓకే
- భద్రాద్రి ప్లాంట్‌తో పాతికేళ్లలో రూ.9 వేల కోట్ల భారం
- ఛత్తీస్‌గఢ్ ఒప్పందంతో రూ.3,642 కోట్ల నష్టం
- నిగ్గు తేల్చిన జస్టిస్ లోకూర్ కమిషన్ నివేదిక

తొలిఅడుగు, హైదరాబాద్ : కేసీఆర్ హయాంలో పదేళ్లపాటు చేసుకున్న విద్యుత్తు ఒప్పందాలుబీ ప్లాంట్ల నిర్మాణంలో తప్పిదాలపై విచారణ జరిపి జస్టిస్ మద న్ భీంరావు లోకూర్ కమిషన్ సమర్పించిన నివేదికను తెలంగాణ మంత్రివర్గం సోమవారం ఆమోదించింది. ఆయా నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తోపాటు ఇతర పాత్రధారులపై చర్యలకు ఉపక్రమించాలని నిర్ణయించింది. సదరు నివేదికను ప్రస్తుతం కొనసాగుతున్న శాసన సభలో ప్రవేశపెట్టాలని తీర్మానించింది. నివేదికపై సభలో విస్తృతంగా చర్చించిన తర్వాత.. మాజీ సీఎం కేసీఆర్‌పై తీసుకునే చర్యలకు సంబంధించి అసెంబ్లీ సాక్షిగానే ప్రకటన చేయనుంది. దీని ఆధారంగా కేసీఆర్ సహా పలువురిపై కేసు నమోదు చేసే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం దాదాపు ఐదు గంటలపాటు మంత్రివర్గ సమావేశం జరిగింది. ఇందులో ప్రధానంగా విద్యుత్తు కమిషన్ నివేదికపైనే సుదీర్ఘంగా చర్చ జరిగింది.

గత పదేళ్ల కాలంలో కేసీఆర్ డిస్కమ్‌లను ఆర్థికంగా కుప్పకూల్చారని, ఆయన మెప్పు కోసం విద్యుత్తు సంస్థలు మునుగుతున్నా అధికారులు పట్టించుకోలేదని, విద్యుత్తు కొనుగోళ్లు, పవర్ ప్లాంట్ల నిర్మాణంలో తీసుకున్న నిర్ణయాలతో రానున్న 25 ఏళ్లపాటు తెలంగాణ సమాజం మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని 2

## ప్రాజెక్టును నాశనం చేశారు



తొలిఅడుగు, అమరావతి : పోలవరం ప్రాజెక్టును 2026 అక్టోబర్ నాటికి పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లుగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రం వాల్ పూర్తి కావాలని 2

## ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల




తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. వచ్చే మార్చి 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహిం చనున్నట్లు బోర్డు ప్రకటించింది. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. జనవరి 2

## కొత్త రేషన్ కార్డులపై కీలక ప్రకటన



తొలిఅడుగు, హైదరాబాద్ : కొత్త రేషన్ కార్డుల కోసం తెలంగాణలో లక్షలాది మంది ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. చాలా ఏళ్లుగా స్టేట్‌లో రేషన్ కార్డులు మంజూరు చేయలేదు. దీంతో కుటుంబాలు వేరు పడిన వారితో పాటు కొత్తగా మ్యారేజ్ 2

## సంచలన విషయాలు వెల్లడి




తొలిఅడుగు, హైదరాబాద్ : సంధ్య థియేటర్ ఘటన కేసులో హైదరాబాద్ చిక్కడపల్లి పోలీసులు మరో ట్విస్ట్‌ను రివీల్ చేశారు. డిసెంబర్ 5న పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌కు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ వచ్చేం దుకు తాము అనుమతి 2

## సభ హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చాం



తొలిఅడుగు, హైదరాబాద్ : శాసనసభను తప్పుదోవ పట్టిస్తున్నారని తాము సభ హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామావు తెలిపారు. సోమవారం ఆయన అసెంబ్లీ లాబీ వద్ద మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడారు. గతంలో సీఎం కిరణ్ కుమార్ రెడ్డిపై ఉల్లంఘన నోటీసు ఇస్తే చర్చకు వచ్చిందన్నారు. ప్రోటోకాల్ సమస్యలను స్పీకర్‌కు వివరించామని, లగచర్లపై చర్చకు తాము సభాపతిని అడిగామని.. బీఏసీలో కూడా ఈ అంశాన్ని లెవనెత్తుతామని చెప్పారు. ఆర్‌బీఐ నివేదిక ప్రకారం రూ. 3.89 లక్షల కోట్లు అని స్పష్టత ఇచ్చిందని.. గతంలో సీఎంపై తాము ఉల్లంఘనా నోటీసు 2

## వణికిస్తున్న చలి!



తొలిఅడుగు డెస్క్ : చలితో రాష్ట్ర ప్రజలు గజ.. గజ వణికిపోతున్నారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లాలోని భీంపూర్ మండలం అర్లి(టి)లో అత్యల్పంగా 6.0 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ముఖ్యంగా మారుమూల గ్రామాలను దట్టమైన పొగమంచు కప్పేయడంతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అటు హైదరాబాద్‌లోనూ చలితీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. సోమవారం పఠాన్‌చెరులో అత్యల్పంగా 6.4 డిగ్రీలు, 2

## అమిత్ షా నీకు చేతగాకుంటే చెప్పు

మొదటిపేజీ తరువాయి చూసుకుంటారని వ్యాఖ్యానించారు. ఢిల్లీలోని సమస్యలు అన్నింటినీ సరిచేస్తారని చెప్పారు. ఢిల్లీలో రెండు ప్రభుత్వాలు ఉన్నాయని, అందులో ఒకటి కేజ్రీవాల్ ప్రభుత్వమైతే, ఇంకోటి కేంద్ర ప్రభుత్వమని కేజ్రీవాల్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నగరంలో పాలు, కూరగాయలు, పప్పులు, బియ్యం ధరలను భారీగా పెంచిందని ఆయన విమర్శించారు. వారు ద్రవ్యోల్బణాన్ని పెంచుతూ పోతుంటే.. తాము మాత్రం ప్రజలకు అన్నీ ఉచితంగా వచ్చేలా చూస్తున్నామని అన్నారు. ఇప్పుడు మీ ఖాతాల్లోకి రూ.2,100 వేస్తున్నామని, దాంతో బీజేపీ కేజ్రీవాల్ ప్రజా ధనాన్ని వృథా చేస్తున్నాడని విమర్శిస్తోందని ఢిల్లీ మహిళలను ఉద్దేశించి కేజ్రీ అన్నారు. మహిళలు బాగుపడటం బీజేపీకి ఇష్టంలేదని ఆయన చెప్పారు. వాళ్లెప్పుడూ దూషణలు చేస్తూ ఉంటారని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీకి ఎలాంటి అజెండా లేదని అన్నారు.

## త్వరలో పెను ముప్పు

పౌరుల నీటి సమస్యను తగ్గించవచ్చని సోమవారం విడుదల చేసిన నివేదికలో తెలిపింది. అంతేకాదు దేశంలో ఉత్పత్తి అయ్యే పౌర వ్యర్థ జలాల్లో 28 శాతం మాత్రమే శుద్ధి చేయబడుతున్నాయని రిపోర్ట్ చెప్పింది. మిగిలినవి నేరుగా కాలువలు, సరస్సులు, భూమిలోకి ప్రవహిస్తాయని వెల్లడించింది. దేశంలో వేగవంతమైన పట్టణీకరణ, జనాభా విస్తరణ, వాతావరణ మార్పుల కారణంగా నీటి కొరత సవాళ్లను ఎదుర్కొంటుందని సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ డైరెక్టర్ జనరల్ సునీతా నారాయణ్ అన్నారు. ఈ ఆందోళనలను పరిష్కరించి, స్థిరత్వాన్ని ప్రోత్సహించడానికి మురుగునీటి పద్ధతులు ఒక ముఖ్యమైన భాగంగా ఉంటాయన్నారు నారాయణ్. మరోవైపు మెట్రో నగరాల్లో తాము వినియోగించే నీటిలో కనీసం 20 శాతం నీటిని రీక్లెయిమ్ చేసి వినియోగించుకోవాలని జలశక్తి మంత్రిత్వ శాఖ ఆదేశించింది. మంచినీటి కోసం నిరంతరం పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఉపయోగించుకోవాలని సూచించింది. శుద్ధి చేసిన నీటిని దాని ఇతర వనరులను ఉపయోగించకుండా పారవేయడం ద్వారా మరికొంత మందికి ఆ నీరు కొరతగా మారుతుందని నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా డైరెక్టర్ జనరల్ రాజీవ్ కుమార్ అన్నారు. కాబట్టి నీటిని వినియోగించే విషయంలో జాగ్రత్త అవసరమని మరోసారి గుర్తు చేశారు. ఇతర దేశాల్లో నీటి వినియోగాన్ని మీటర్ల ద్వారా లెక్కిస్తున్నట్లు గుర్తు చేశారు. దీంతోపాటు వర్షపు నీటిని స్టోరేజ్ చేసుకునే సౌకర్యం ఉంటే వినియోగించుకోవాలన్నారు. ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుని వినియోగించుకుంటే ఎక్కువకాలం వస్తుందని తెలిపారు.

## ప్రాజెక్టును నాశనం చేశారు

మొదటిపేజీ తరువాయి అధికారులను ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు వద్ద ఏపీ సీఎం చంద్రబాబు సోమవారం సుడిగాలి పర్యటన చేశారు. ప్రాజెక్టు నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన.. డయాఫ్రం వాల్ నిర్మాణ పనులపై అధికారులను ఆరా తీశారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం వల్లే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. రాష్ట్ర విభజన తర్వాత పోలవరం, అమరావతిని రెండు కళ్లుగా భావించామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టును ఏపీకి జీవనాడిగా భావించామన్నారు. అందుకే ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి 2014 నుంచి 2019 వరకు రేయింబవళ్లు కష్టపడి పనిచేశామని పేర్కొన్నారు. ముందు జాగ్రత్త చర్యలతో 2014లో అధికారంలోకి రాగానే ఏడు ముంపు మండలాలు ఇవ్వకపోతే ప్రమాణం చేయనని చెబితే.. కేంద్రం ఆ మండలాలను విలీనం చేశారని గుర్తుచేశారు. ఒక్క రోజులో స్పిల్ ఛానల్‌లో 32,215 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేసి గిన్నిస్ రికార్డు కూడా బ్రేక్ చేశామని తెలిపారు. ఎగువ, దిగువ కాపర్ డ్యామ్‌లు రెండూ పూర్తి చేశామని పేర్కొన్నారు. డయాఫ్రం వాల్‌ను 414 రోజుల్లో పూర్తి చేశామని చెప్పారు. 2 కిలోమీటర్ల పొడవుతో దాదాపు 100 మీటర్ల డయాఫ్రం వాల్‌కు కూడా శ్రీకారం చుట్టామని అన్నారు.72 శాతం పనులు కూడా పూర్తి చేశామని చెప్పారు.

## ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి 29న ఇంటర్ ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష, 30న పర్యావరణ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. రెండు పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు జరుగుతుందని పేర్కొంది. ఇంగ్లిష్ ప్రాక్టికల్స్ ఫస్టియర్ విద్యార్థులకు జనవరి 31న, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఫిబ్రవరి 1న జరుగుతుందని తెలిపింది.

# కొత్త రేషన్ కార్డులపై కీలక ప్రకటన

మొదటిపేజీ తరువాయి చేసుకున్న వారు రేషన్ కార్డుల కోసం వెయిట్ చేస్తున్నారు. ఎప్పుడెప్పుడు కార్డులు జారీ చేస్తారా అని ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో అమలయ్యే చాలా ప్రభుత్వ స్కీమ్‌లకు రేషన్ కార్డు లింక్ ఉంది. దీంతో వీటి కోసం ఆసక్తిగా నిరీక్షిస్తున్నారు. రేషన్ కార్డులపై ప్రజలు ఎదురు చూస్తున్న తరుణంలో సివిల్ సప్లయ్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కార్డుల జారీపై కీలక అప్‌డేట్ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మండలిలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు జవాబిచ్చారు ఉత్తమ్. అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇస్తామని అన్నారు. త్వరలో ఈ ప్రక్రియ షురూ అవుతుందన్నారు. సంక్రాంతి పండుగ నుంచి రేషన్ కార్డుల మంజూరు మొదలవుతుందన్నారు ఉత్తమ్. ఇప్పటికే ఈ విషయంపై క్యాబినెట్ సబ్ కమిటీ వేశామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 36 లక్షల మందికి కొత్తగా రేషన్ కార్డ్స్ ఇవ్వనున్నట్లు సమాచారం. కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు సన్నబియ్యాన్ని కూడా అర్హులకు అందిస్తామని అసెంబ్లీ వేదికగా మంత్రి ఉత్తమ్ ప్రకటించారు.

# సంచలన విషయాలు వెల్లడి

మొదటిపేజీ తరువాయి ఇవ్వలేదని పోలీసులు తాజాగా వెల్లడించారు. సినిమా హీరో, హీరోయిన్స్, చిత్ర యూనిట్ వస్తున్నట్లు థియేటర్ యాజమాన్యం తమకు సమాచారం ఇచ్చిందని, అయితే తాము అందుకు అనుమతి ఇవ్వలేదని తెలిపారు. అయినప్పటికీ వారు వచ్చారని, దీంతో తొక్కిసలాట జరిగి ఓ మహిళ మృతిచెందినట్లు పోలీసులు వెల్లడించారు. హీరో అల్లు అర్జున్, హీరోయిన్ రష్మిక మందన్న స్పెషల్ షోకు వస్తే విపరీతమైన క్రౌడ్ ఉంటుందని థియేటర్ యాజమాన్యానికి తాము అప్పుడే సూచించినట్లు చిక్కడపల్లి పోలీసులు తెలిపారు. వారిని తీసుకురావొద్దంటూ యాజమాన్యానికి రాత పూర్వకంగా సమాచారం అందించినట్లు చెప్పారు. అయినా పోలీసుల మాట వినకుండా సంధ్య థియేటర్‌కు అల్లు అర్జున్ వచ్చారని పేర్కొన్నారు. ఆయన రావడమే కాకుండా అనుమతి లేకుండా ర్యాలీ చేపట్టారని తెలిపారు. అతన్ని చూసిన అభిమానులు, ప్రేక్షకులు ఒక్కసారిగా థియేటర్‌లోకి దూసుకెళ్లారని పోలీసులు చెప్పారు.

ఈ నేపథ్యంలో తొక్కిసలాట జరిగి దురదృష్టవశాత్తూ రేవతి, ఆమె కుమారుడు శ్రీతేజ్ స్పృహ కోల్పోయారని చిక్కడపల్లి పోలీసులు వెల్లడించారు. దీంతో బాధితులకు సీపీఆర్ చేసిన అనంతరం హుటాహుటిన వారిని స్థానిక ఆస్పత్రికి పోలీసులే తరలించినట్లు తెలిపారు. చికిత్సపొందుతూ బాధిత మహిళ రేవతి మృతిచెందినట్లు వెల్లడించారు. ఆమె మృతి గురించి తెలిసిన వెంటనే అల్లు అర్జున్‌ను థియేటర్ నుంచి తాము బయటకు పంపించినట్లు పోలీసులు తెలిపారు.

# సభ హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చాం

మొదటిపేజీ తరువాయి ఇచ్చామని కేటీఆర్ తెలిపారు. గతంలో నాదెండ్ల మనోహర్ ఉల్లంఘన నోటీసు అడ్మిట్ చేశారన్నారు.ఈ ప్రభుత్వం ఆర్థిక విషయాల్లో ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని, ప్రజలకు స్పష్టత ఇవ్వాలని తాము కోరుతున్నామని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాగా కేటీఆర్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కామెంట్స్ చేశారు. "ప్చ్.. కష్టం రేవంత్ రెడ్డి.. కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేయడం నీ తరం కాదు..ఆయన నిర్మించిన ఇళ్ళకు సున్నాలు వేసి.. ఇందిరమ్మ ఇళ్లని ప్రజల కళ్లకు గంతలు కట్టలేవు.. గోసపడ్డ ప్రతి గుండెకు తెలుసు.. ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు ఆయన పడ్డ తపన ప్రతి పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు%ొ%కేసీఆర్ కల.. ఎన్నాళ్లున్నా ఆ నిర్మాణాలకు మీరు కేవలం పెయింటర్లు మాత్రమే. ఎప్పటికీ మీరంతా సున్నాల వేసే సన్నాసి బ్యాచ్ మాత్రమే.." అంటూ కేటీఆర్ పేర్కొన్నారు.

# మాజీ సీఎంకు ఝలక్

మొదటిపేజీ తరువాయి తేల్చింది. కాలం చెల్లిన టెక్నాలజీతో కట్టిన భద్రాద్రి పవర్ ప్లాంట్ కారణంగా రానున్న 25 ఏళ్లలో రూ.9,000 కోట్ల దాకా ప్రజలపై భారం పడనుందని అభిప్రాయపడింది. సూపర్ క్రిటికల్‌తో పోల్చుకుంటే సబ్ క్రిటికల్‌లో ప్లాంట్ ఆక్సిలరీ కన్జంప్షన్ (ప్లాంట్ సొంతంగా వినియోగించుకునే కరెంట్), హీట్ రేట్, మెయింటినెన్స్ తదితర ఖర్చులు ఏటా రూ.350 కోట్ల వరకూ అదనంగా పడతాయని, ప్లాంటు జీవిత కాలం 25 ఏళ్లకు దాదాపు రూ.9,000 కోట్ల వరకూ అదనపు భారం పడుతుందని క్యాబినెట్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇక, ఛత్తీసగఢ్‌తో చేసుకున్న విద్యుత్తు కొనుగోలు ఒప్పందంతో రూ.3,642 కోట్ల నష్టం జరిగిందని నివేదిక తేల్చింది. దీనిపైనా మంత్రివర్గ సమావేశంలో చర్చ జరిగింది. అప్పట్లో పోటీ బిడ్డింగ్‌కు వెళ్లడంతో యూనిట్ కరెంట్ కేరళకు రూ.3.60కే లభించిందని, కానీ, తెలంగాణకు తొలుత రూ.3.90కే యూనిట్ విద్యుత్తు లభించినా ఆ తర్వాత ఇంధన సర్దుబాటు పేరిట రూ.4.50బీ బయటి మార్కెట్లో యూనిట్ ఏడు రూపాయలకు కొనాల్సిన పరిస్థితి ఏర్పడిందని తప్పుబట్టింది. 1000 మెగావాట్ల కరెంట్‌ను తీసుకోవడానికి ఛత్తీసగఢ్‌తో ఒప్పందం చేసుకున్నారని, కానీ, ఆ మేరకు ఆ రాష్ట్రం కరెంట్ ఇవ్వలేదని, దాంతో, బహిరంగ విపణి (ఓపెన్ యాక్సెస్)లో కొనుగోలు చేయాల్సి వచ్చిందని, ఫలితంగా, రూ.2,000 కోట్ల అదనపు భారం తెలంగాణపై పడిందని ఆక్షేపించింది.

అలాగే, కరెంట్ కొనుగోళ్లు చేసినా ఛత్తీసగఢ్‌కు సకాలంలో చెల్లింపులు చేయని కారణంగా లేట్ పేమెంట్ సర్‌ఛార్జీ కింద వడ్డీలు/పెనాల్టీల రూపంలో రూ.750 కోట్లు చెల్లింపులు చేస్తున్నారని తప్పుబట్టింది. వెయ్యి మెగావాట్ల తరలింపునకు పవర్ గ్రిడ్‌తో కారిడార్ బుక్ చేసుకున్నారని, ఆ మేరకు తరలించకపోవడంతో రూ.635 కోట్లు చార్జీలు అయ్యాయని తప్పుబట్టింది. మరో 1000 మెగావాట్ల కారిడార్‌ను రద్దు చేసుకున్నందుకు నష్టపరిహారం కింద రూ.261 కోట్లు పరిహారం కింద చెల్లించాలని పవర్ గ్రిడ్ నోటీసు ఇచ్చిందని (ఈ కేసు అప్పిలేట్ ట్రైబ్యునల్ విచారణలో ఉంది) గుర్తు చేసింది. అలాగే, బొగ్గు గనులకు దూరంగా ప్లాంటును నిర్మించడంపైనా సమావేశంలో చర్చ జరిగింది. గోదావరి ఒడ్డున బొగ్గు నిల్వలు ఉన్నాయని, పిట్ హెడ్ (బొగ్గు గని ఉపరితల భాగం)లోనే ప్లాంట్లు కట్టాలని, దీనివల్ల విద్యుత్తు ఉత్పత్తి ధర తగ్గుతుందని కేంద్ర విద్యుత్తు అథారిటీ (సీఈఏ) పలు దఫాలుగా గుర్తు చేసిందని, అయినా.. గనులకు సగటున 280 కిలోమీటర్ల దూరంలో (ఇల్లెందు 179 కి.మీ., ఇతర గనులు 360 కి.మీ.) యాదాద్రి నిర్మించడంతో ఏటా రూ.1,600 కోట్లు బొగ్గు రవాణాకే ఖర్చవుతుందని కమిషన్ తేల్చింది. దీనిపైనా క్యాబినెట్ మండిపడింది.


# వణికిస్తున్న చలి!

రాజేంద్రనగర్ 8.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ సీజన్‌లో గ్రేటర్ పరిధిలో నమోదైన అత్యల్ప ఉష్ణోగ్రతలు ఇవేనని హైదరాబాద్ వాతావరణశాఖ అధికారులు చెబుతున్నారు. మరో రెండు రోజుల పాటు గ్రేటర్‌లో ఇదే తరహా పరిస్థితులు కొనసాగుతాయని వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు, వికారాబాద్ జిల్లా బంట్వారంలో 6.2 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. అటు సంగారెడ్డి జిల్లాలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సోమవారం జహీరాబాద్ మండలం సత్వార్‌లో కనిష్ఠంగా 6.6 డిగ్రీలు నమోదైంది. దీంతో చలి తట్టుకోలేక ప్రజలు చలిమంటలు ఏర్పాటు చేసుకుంటున్నారు. కాగా, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆదివారం రాత్రి చలి తీవ్రతను తట్టుకోలేక నర్సింగ్ భట్ల గ్రామానికి చెందిన హనుమాన్ దేవాలయ వాచ్‌మన్ చింతకాయల సత్తయ్య మృతి చెందాడు. చిన్నపిల్లలు, సీనియర్ సిటిజన్లు చలిగాలుల బారిన పడకుండా ఉండేలా జాగ్రత్తలు పాటించాలని డాక్టర్లు సూచిస్తున్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# అక్రమాలపై మున్సిపల్ అధికారులకు అంతప్రేమ ఏదుకు?

- వార్త ఖాదనాలకి,కంప్లైంట్స్ కి స్పందించ్చని అధికారులు.
- మల్లంపేట్ శ్రీ సాయి బాలాజీ ఎన్క్లేవు రోడ్ నెంబర్ 13 లో ఆరు అంతస్థులు అక్రమనిర్మాణం..
- మల్లంపేట్ ఆటో స్టాండ్ వెనుక జీ లిఐదు అంతస్టులు
- కాసులు కురిపిస్తున్న అక్రమ నిర్మాణాలు.
- కాసులకి కక్కుర్తిపడి .అక్రమాలకు అండగా .
- అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ అందినకాడికి దండుకుంటున్న వైనం..
- అక్రమ నిర్మాణాలతో జి హెచ్ యమ్ సి ఆదాయానికి భారీగా గండి..




తొలి అదుగు,డిసెంబర్ 16,,కుత్బుల్లాపూర్, (ప్రతినిధి):- ఒకప్రక్క ప్రజపాలన సంబరాలు మరో ప్రక్క అక్రమాలపై ఉక్కుపాదంమోపుతున్న హైడ్రా. అకర్మనిర్మానాలు మాత్రం ఆగడం లేదు ఇదేఅదునుగా రాత్రి పగలు తేడాలేకుండా నిర్మాణ త్రిలోడకాలు తుంగలోతోక్కి బయట ప్రక్క ముగుంచి రంగులు వేయడం. ఈ రంగుల కార్యం చైనమ్యాన్ల సూచనల పై జరుగుతుంది అని పలువురు చరిచ్చుకుత్తున్నారు.

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, దుండిగల్ మున్సిపల్ మల్లంపేట్ లో అక్రమ నిర్మాణాలకు అడ్డగా మారింది అనడంలో ఎలాంటి సందేహాములేదు. ఇక్కడ అడుగడుగున అక్రమ నిర్మాణాలే దర్శనమిస్తాయి. అందుకు ఇక్కడి అవినీతి టౌన్ ప్లానింగ్ అధికారులే కారణం అంటున్నారు స్థానిక ప్రజలు. అందులోభాగంగా అక్రమ భవన నిర్మాణదారులతో స్థానిక పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ములాఖత్ అయి మాకెంత ఇస్తవ్ ..? నువ్వు ఎంత కట్టుకుంటవ్...? అనేదానికి ఈ కట్టడం నిదర్శనం అని గుసగుసలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణదారులు ఇచ్చే అవినీతి సొమ్ముకు ఆశపడి అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్నరనీ సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక్కడి కొంతమంది అవినీతి టౌన్ ప్లానింగ్, చైనమ్యాన్ల మరియు అధికారులకు ప్రభుత్వం నుండి వచ్చే జీతం కంటే అక్రమ సంపాదనకి అలవాటుపడ్డారు అని అంటున్నారు.దానికి నిలువెత్తు నిదర్శనమే దుండగల్ మున్సిపల్ మల్లంపేట్ శ్రీ సాయి బాలాజీ ఎన్క్లేవు రోడ్ నెంబర్ 13 లో, ఆరు అంతస్థులు, మల్లంపేట్ ఆటో స్టాండ్ వెనుక చెర్వు సరిహద్దులో ఐదు అంతస్తులు ఎలాంటి సెట్ బ్యాక్ లు లేకుండా రంగు దిద్దుకున్న భవనం అక్రమ నిర్మాణాం అంటున్నారు. ఇక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై, వాటికి సహకరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు సహకరిస్తునారాని బహాటంగా అనుకుంటున్నారు. అధికారులపై ప్రతిరోజు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందుతున్నా, పలు వార్తాపత్రికల్లో, వార్తా కథనాలు వెలువడుతున్నా, టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు చేపట్టకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. దుండిగల్ మున్సిపల్ పరిధిలో ఎటుచూసిన భారీ అక్రమ , బహుళ అంతస్తుల భవన నిర్మాణాలకి ఎలా అనుమతులు ఇస్తున్నారు, .ఈ అక్రమ నిర్మాణాలపై చెర్యలు ఉండవా. ఇలాంటీ నిర్మానాలపై క్షేత్రస్తాయిలో మున్సిపల్ కమీషనర్,పరిశీలించి ఇ అక్రమాలపై చెర్యలు తీసుకొని జి హెచ్ యమ్ సి అదాయానికి గండి పడకుండా చూడాలని వీటిపై ఇక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై, వాటికి సహకరిస్తున్న టౌనప్లానింగ్ అధికారుల పై తక్షణమే చెర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




# ఢిల్లీలో సేవరత్న జాతీయ అవార్డు పురస్కారాన్ని అందుకున్న

- ప్రముఖ సంఘ సేవకులు కేజేఆర్ ఫౌండేషన్ అధినేత కొత్వాల్ ఆనంద్ కృష్ణారెడ్డి
- నా సేవలను గుర్తించి అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో
- జాతీయ సేవా రత్న అవార్డు పురస్కారాన్ని అందుకోవడం ఆనందంగా ఉంది అన్న




తొలిఅడుగు, బొల్లారం: భారతీయ రాజధాని ఢిల్లీలో అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో సేవ రత్న జాతీయ అవార్డు పురస్కారాన్ని నేను తలపెట్టిన సామాజిక కార్యక్రమాలు ప్రజా ఉద్యమాలు నిరుపేద పేద ప్రజలకు అందించిన ఆర్థిక సహాయాన్ని ప్రజా చైతన్య కార్యక్రమాలను తలపెట్టి సమాజ శ్రేయస్సు కోసం నిరంతరంతా ప్రతితపిస్తున్న సామాజిక ఉద్యమ సారధి కె.జె.ఆర్ ఫౌండేషన్ అధినేత కొత్వాల్ ఆనంద్ కృష్ణారెడ్డి కి వివిధ రంగాలలో అనేక ప్రముఖ సేవను అందిస్తున్నందున సేవలను గుర్తించి అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీ ప్రతిష్టాత్మకంగా అవార్డును ప్రధానోత్సవం చేయడం జరిగింది. అందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ ప్రాంతానికి చెందిన కేజేఆర్ ఫౌండేషన్ అధినేత ప్రముఖ సంఘ సేవకులు ఆనంద్ కృష్ణారెడ్డి నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం ప్రజా సేవలో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ పేదల సంక్షేమం అభివృద్ధి తన ఎజెండాగా ప్రజల శ్రేయస్సు తన కర్తవ్యం గా ప్రజల కొరకు అభాగ్యులకు ఆపన్న ఆస్తంగా అన్నా ఆపద అంటే నేనున్నాను మీకు అండగా అంటూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి కొత్వాల్ ఆనంద్ కృష్ణారెడ్డి కి అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీసంస్థ ఆనంద్ కృష్ణారెడ్డికి భారతదేశ రాజధాని ఢిల్లీలో అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకంగా ఘనంగా సన్మానించి అవార్డు పురస్కారాన్ని ప్రధానోత్సవం చేయడం జరిగింది.

ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా జాతీయ సేవా రత్న అవార్డు పురస్కారాన్ని నేను అందుకున్నందుకు గర్వపడుతున్నాను అన్నాడు, ఈ సంతోషంతో పాటు నాలో ఇంకా ప్రజలకు మరింత సేవ చేయాలి అనేటువంటి సంకల్పం పెరిగిందని వారు తెలిపారు. నా వెన్న అంటూ ఉంటూ సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం తలపెడుతున్న సామాజిక కార్యక్రమాలు నిరుపేద పేద ప్రజల కు ఆర్థిక సహాయాన్ని అందిస్తు ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా ముందుకు వెళుతున్న నాకు నా సతీమణి సంపూర్ణ సహకారాన్ని అందిస్తూ నన్ను ప్రోత్సహిస్తూ నేను సాధించిన విజయాలకు పూర్తి సంపూర్ణ సహకారాన్ని అందించిన నా సతీమణికి కొత్వాల్ లక్ష్మి ఆనంద్ కృష్ణారెడ్డి నా కుటుంబ సభ్యులకు సేవారత్న జాతీయ అవార్డును అంకితం చేస్తున్న అన్నారు, నేను తలపెట్టిన సామాజిక కార్యక్రమాలు ప్రజా ఉద్యమాలు నిరుపేద పేద ప్రజలకు అందించిన ఆర్థిక సహాయాన్ని సామాజిక సేవ కార్యక్రమాలను గుర్తించి అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీ భారత దేశ రాజధాని ఢిల్లీలో నాకు జాతీయ సేవా రత్న అవార్డు బహుజన సాహిత్య అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్ సంస్థ ప్రతినిధులు డా.ఏర్పుల శ్రీనివాస్, సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను, అదేవిధంగా నేను తడి పెడుతున్న సామాజిక ఆర్థికపరమైనటువంటి కార్యక్రమాలను పత్రికలలో టీవీ ఛానల్ లో యూట్యూబ్ ఛానల్ లలో ప్రచురణ చేసి నా సేవలను సమాజానికి ప్రచారం చేస్తున్న నా విజయానికి సంపూర్ణ సహకారం అందించిన పాత్రికేయులకు వివిధ ఛానల్ లో ప్రజలకు పేరుపేరునా అభివందనం తెలియజేస్తున్నాను అన్నారు,

# బొమ్మ పిస్తోల్‌తో బెదిరించి చోరీ

శేరిలింగంపల్లి, తొలి అడుగు,: తాను పనిచేసిన రెస్టారెంట్ నుంచి తీసేశారని కక్షపెంచుకున్న ఓ యువకుడు మరో స్నేహితుడితో కలిసి బొమ్మ పిస్తోల్‌తో బెదిరించి చోరీకి పాల్పడ్డారు. రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రానికి చెందిన శుభం కుమార్ జెనా, బిశ్వజిత్ పండా యూసుఫ్‌గూడలో నివాసముంటున్నారు. శుభంకుమార్ జెనా గచ్చిబౌలి నాలెడ్జిసిటీలోని టీవర్ బార్ అండ్ రెస్టారెంట్‌లో పనిచేసి మూడు నెలల క్రితం శుభంకుమార్ జెనా పనితీరు బాగాలేదని యాజమాన్యం తీసేశారు. అదే సమయంలో బిశ్వజిత్ పండా ఉద్యోగం కూడా పోవడంతో ఇద్దరు ఖాళీగా ఉన్నారు. దీంతో టీవర్ బార్ అండ్ రెస్టారెంట్‌పై కోపంతో రగిలిపోయిన శుభంకుమార్ బార్ అండ్ రెస్టారెంట్‌లో చోరీ చెయ్యాలని స్నేహితుడు బిశ్వజిత్ పండాతో కలిసి పథకం రచించాడు.

ఓ బొమ్మ పిస్తోలును కొనుగోలు చేసి ఈనెల 9న ఉదయం 6 గంటల సమయంలో శుభంకుమార్, బిశ్వజిత్ పండా ముఖాలకు ముసుగులు ధరించి సెక్యూరిటీ గార్డును బెదిరించి స్టోర్ రూంలో బంధించారు. కౌంటర్ తాళాలు తీసుకొని లాకర్‌లో ఉన్న రూ. 4.50 లక్షల నగదు, ఐప్యాడ్, ల్యాప్‌టాప్‌లు ఎత్తుకొని ఉడాయించారు. రెస్టారెంట్ యజమాని శ్యామ్ అనిరుద్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఒడిశాకు వెళ్తున్న శుభంకుమార్‌ను సోమవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బిశ్వజిత్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.



# పేదల సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాధ్యం



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 16 : సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు సిద్దిపేట పట్టణంలోని 37వ వార్డులో పేద ప్రజల సొంత ఇంటి కల నిజం చేయాలన్న సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథకం తీసుకొచ్చారని 37వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బొమ్మల అన్నపూర్ణ అన్నారు.వార్డులో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి వార్డులోని లబ్ధిదారుల వివరాలను అప్ లో పొందుపరచడానికి ఆమె పరిశీలించారు.జిల్లామంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ మరియు ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ చొరవతో వీలైనంత త్వరగా లబ్ధిదారులను ఎంపిక చేయాలన్న సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమం 37వ వార్డులో కొనసాగించడం జరుగుతుంది అని బొమ్మల అన్నపూర్ణ యాదగిరి గారు ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ శ్రీకాంత్ మధు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు తెలిపారు.

# శ్రీ ఆంజనేయ స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



తొలి అడుగు, అమనగల్ డిసెంబర్ 16: రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్లు మున్సిపాలిటీ శ్రీ శ్రీ వెంకటేశ్వర దేవాలయం సన్నిధిలో శ్రీ ఆంజనేయ స్వాముల ఇరుముడి కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో నిష్టగా మాలధారణ చేసి ఆ భగవంతునిపై నమ్మకంతో భక్తిశ్రద్ధలతో ఈ ఇరుముడి పూజలు చేయడం చాలా సంతోష దాయకమైన విషయం ఈ విధంగా ప్రతి ఒక్కరూ భక్తి భావంతో ఉండాలని ఆ భగవంతుడు ప్రతి ఒక్కరిని చల్లగా చూస్తారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అనురాధ పత్య నాయక్, గురు స్వామి చుక్క నిరంజన్ గౌడ్, సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి,ఉప సర్పంచ్ ప్రశాంత్ నాయక్, బిఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్, మద్దురి ఆనంద్,మహేష్,రవి స్వాములు పాల్గొన్నారు.

# అమంగల్ ఎనిమిదో వార్డు ఇందిరమ్మ ఇండ్ల సర్వే: మున్సిపల్ కమిషనర్ వసంత



తొలి అడుగు, ఆమనగల్, డిసెంబర్ 16: రంగారెడ్డి జిల్లా అమంగల్ పట్టణంలోని ప్రజాపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి ఆరు పథకాలలో ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భాగంగా ఆమనగల్ 8వ వార్డు బీసీ కాలనీ లో అమంగల్ మున్సిపల్ కమిషనర్ వసంత మరియు కార్యాలయ సిబ్బంది కాలనీలోని ఇండ్లు లేని లబ్ధిదారులకు కలిసి వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం గురించి వివరించి చెప్పినారు ఇల్లు లేని వారు వచ్చి అప్లికేషన్ చేసుకోవాలని వివరించినారు రామకృష్ణ. ఎల్లయ్య ఐ ఎన్ టి యు సి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఇంగళి ప్రసాద్ మరియు మైనార్టీ నాయకులు వాటర్ బాబా సిబ్బంది రామకృష్ణ సాయిలు కాలనీవాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లబ్ధిదారుల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



తొలి అడుగు, అమనగల్ డిసెంబర్ 16 : ఆమనగల్లు మండలానికి చెందిన సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జగన్, పట్టణ అధ్యక్షుడు మానయ్య ఆధ్వర్యంలో బాధితులకు చెక్కులను అందజేశారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని వారన్నారు. ఎమ్మెల్యే నారాయణరెడ్డి సహకారంతో చెక్కులను అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అలీం, ఖాదర్, రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్, సోషల్ మీడియా కన్వీనర్ నాజర్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో ముందుంటుంది- లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు-లయన్స్ క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి




తొలి అడుగు, అమనగల్ డిసెంబర్ 16: రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలో జిల్లా ఆందత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కళావతి బాయి అదేశానుసారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు,రామ్ రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని క్లబ్ అధ్యక్షులు లయన్ పసుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే ఉచిత కంటి ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి చూపు మందగించిన వారికి మరియు వృద్ధులకు ఉచిత కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వారికి సేవానందించి వారికి కొండంత అండగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఉంటుందని ఆయన అన్నారు. నియోజకవర్గస్థాయిలో కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి నేత్రదానంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఒకరి నేత్రదానం ఇద్దరికి చూపు కల్పిస్తుందని తెలిపారు.కంటి వైద్యులు యం చంద్రశేఖర్ 45 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 15 మందికి శస్త్రచికిత్సల నిమిత్తం రామ్ రెడ్డి కంటి ఆసుపత్రికి పంపించినట్లు క్లబ్ పి ఆర్ ఒ పాష తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పరిక్షిత్ నరేంద్ర, క్లబ్ కార్యదర్శి దోనాదుల మహేష్, జిల్లా చైర్మన్ జూలూరి రమేష్, జిల్లా చైర్మన్ లయన్ యం చంద్రశేఖర్ హెచ్ఈఓ తిరుపతి రెడ్డి, గోపాల్ పి అర్ ఒ పాష మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రూపీ ఏ84.91

ముంబై, తొలి అడుగు,: రూపాయి విలువ మరింత క్షీణించింది. సోమవారం ఫారెక్స్ మార్కెట్లో డాలర్తో పోల్చితే రూపీ మారకం విలువ ఆల్టైమ్ కనిష్ఠానికి దిగజారింది. ఈ ఒక్కరోజే మరో 11 పైసలు పడిపోయి మునుపెన్నడూ లేనివిధంగా 84.91 స్థాయికి పతనమైంది. పెరిగిన అమెరికా బాండ్ ఈల్డ్స్, దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాలు, దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్.. రూపీని కూలదోశాయని ఫారెక్స్ ట్రేడర్లు చెప్తున్నారు. ఇక ఉదయం ఆరంభంలో రూపీ ట్రేడింగ్ 84.83 వద్ద మొదలైంది. ఈ క్రమంలోనే ఒకానొక దశలో 84.93 స్థాయికి తగ్గింది. అయితే చివర్లో కాస్త కోలుకొని 84.91 వద్ద స్థిరపడింది. శుక్రవారం కూడా రూపాయి 8 పైసలు కోల్పోయి రికార్డు స్థాయిలో 84.80 వద్ద ముగిసిన విషయం తెలిసిందే. కాగా, గతకొద్ది రోజులుగా ఫారెక్స్ మార్కెట్లో డాలర్ ముందు రూపాయి వెలవెలబోతూనే ఉన్నది.

# బిశ్రీరాములపల్లి గ్రామంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు

తొలి అడుగు, సిద్దిపేట, డిసెంబర్ 16 : కోహెడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముంజ శివసాయి గౌడ్ గారి తాత ముంజ రాజయ్య గౌడ్ మృతిచెందిన విషయాన్ని తెలుసుకొని ఆయన కుమారులు ముంజ సత్యనారాయణ, వెంకటస్వామి, రమేష్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించినబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఈ పరామర్శ కార్యక్రమంలో గ్రామ తాజామాజి సర్పంచ్ ముంజ మంజులశ్రీనివాస్ గౌడ్, బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం, మంజునాథ ప్లెక్సీ సెంటర్ రాజిరెడ్డి, గ్రామ బిజెపి బూత్ అధ్యక్షులు ఎడమల రాజు రెడ్డి, గొర్ల వెంకటస్వామి యాదవ్, మాజీ అధ్యక్షుడు చిగురు సంజీవరెడ్డి, గ్రామస్తులు ఎడమల రమణ రెడ్డి, మృతుని కుటుంబ సభ్యులు సాయి, పవన్ గౌడ్ లు ఉన్నారు.



# అంగరంగ వైభవంగా బలభీమాంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవాలు:

**" బలభీమాంజనేయ స్వామి" వారి రథోత్సవంలో పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ -సి .ఓ .ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**





తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 16 : పురాతనమైన ప్రఖ్యాతిగాంచిన గొప్ప చరిత్రకలిగిన "బలభీమాంజనేయ స్వామి దేవాలయాన్ని" సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి 6 కోట్ల రూపాయల భారీ వ్యయంతో అద్భుతమైన పూర్తి(కృష్ణశిల)రాతి కట్టడంగా పునఃనిర్మిస్తున్నారు.మహబూబ్ నగర్ జిల్లా,ఆమ్మాదాబాద్ మండలం,చౌదర్పల్లి గ్రామంలోని ఎంతో గొప్ప చరిత్ర కలిగిన, మహిమలుగల్ల,పురాతనమైన ప్రఖ్యాతి గాంచిన... "బలబీమాంజనేయ స్వామి" దేవాలయంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి,ఈ దేవాలయాన్ని... ఐక్యత ఫౌండేషన్ చైర్మన్%ు% లిటాస్క్- సి.ఓ.ఓ. శ్రీ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి లి తన సొంత నిధులతో... "(దాదాపు 6 కోట్ల రూపాయలతో భారీ వ్యయంతో") పూర్తిగా (కృష్ణశిల) రాతి కట్టడంగా పునఃనిర్మాణం చేపట్టారు...ఈ దేవాలయంలో ప్రతిఏటా డిసెంబర్ నెలలో వారం రోజులపాటు ఎంతో ఘనంగా జరిగే స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం తెల్లవారు జామున నిర్వహించిన రథోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమంతో రథోత్సవాన్ని ప్రారంభించారు, ఈ రథోత్సవంలో చౌదర్పల్లీ గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాల్గొని రథోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ మెంబెర్స్ కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతి ఏటా స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని,స్వామి వారి ఆలయాన్ని పునఃనిర్మించే భాగ్యం తనకు కలగడం అదృష్టంగా భావిస్తున్నానని ఆ స్వామి వారి ఆశీస్సులతో అందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు.ఆలయ కమిటీ సభ్యులు,పండితులు మరియు గ్రామ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ఇంత గొప్పగా ఆలయ నిర్మాణాన్ని చేపట్టి దాదాపు 6 కోట్ల రూపాయల భారీ వ్యయంతో గొప్పగా ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్%ు% టాస్క్- సి.ఓ.ఓ శ్రీ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి బల భీమాంజనేయ స్వామి వారి భక్తులందరి తరుపున చుట్టూ పరిసర ప్రాంత ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ,వారికి పై స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని,మరిన్ని గొప్ప కార్యాలు చేసే అవకాశం వారికి భగవంతుడు కల్గించాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో... ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు,ఆలయ కమిటీ ఛైర్మన్ శ్రీ సుంకిరెడ్డి కృష్ణారెడ్డి తో పాటు కుటుంబ సభ్యులు సుంకిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి గారు, రాజేందర్ రెడ్డి ,వేణుగోపాల్ రెడ్డి ,ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వర ప్రసాద్ రెడ్డి ,సతీష్ రెడ్డి ,రంజిత్ రెడ్డి మరియు ఆలయ కమిటీ సబ్యులు గ్రామస్తులు ముఖుంద ,భీమయ్య, చెన్నయ్య, అనంద్, యాదయ్య, తిరుపతయ్య, మహేందర్, హన్మంత్, కృష్ణయ్య, వెంకటయ్య, తుక్య నాయక్, రాజేందర్,పెంట్యా నాయక్, బీబ్యా నాయక్, రవీందర్, మాసయ్య, అనంతయ్య, పెంటయ్య మరియు గ్రామప్రజా ప్రతినిధులు, పండితులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులపై బీఆర్ఎస్ మొసలి కన్నీరు -పెండింగ్ బిల్లుల పాపం ముమ్మాటికి బీఆర్ఎస్ దే



తొలి అడుగు, అమనగల్ డిసెంబర్ 16: రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలో మండల పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షులు వస్పూల మానయ్య ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీని బద్నానం చేయడానికి ప్రయత్నిస్తున్నరని ఆరోపించారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి సర్పంచులను ఉపసర్పంచ్ లకు బిల్లు ఇవ్వకుండా వారి ఆత్మహత్యకు కారణమైన బిఆర్ఎస్ పార్టీ ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వారి సమస్యల గురించి మాట్లాడటం విడ్డురంగా ఉందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు సర్పంచ్ ల పెండింగ్ బిల్లుల గురించి పట్టించుకోని అప్పటి ఆర్థిక మంత్రి హరీశ్ రావు,ఇప్పుడు అసెంబ్లీలో సర్పంచ్ ల పెండింగ్ బిల్లులపై మొసలి కన్నీరు కార్చడం, వాకౌట్ చేయడం హస్యాస్పదంగా ఉందని మండిపడ్డారు. సర్పంచ్ ల పెండింగ్ బిల్లుల పాపం ముమ్మాటికి బీఆర్ఎస్ దే నని, బీఆర్ఎస్ పాలనలో సర్పంచ్లు చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించకుండా, పెండింగ్ లో పెట్టి, సర్పంచ్ ల ఆత్మహత్యలకు కారణమైంది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, మాజీ సర్పంచ్ బలరాం, సీనియర్ నాయకులు ఖలీల్, ఖాదర్ ఖాద్రి, అబ్దుల్ ఆలీం, యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ వస్పుల శ్రీకాంత్, కండె సాయి, మహ్మద్ రఫీ, సోషల్ మీడియా కన్వీనర్ నాజర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అందరు స్వశక్తితో ఎదగాలి



తొలి అడుగు, చిన్న కోదూరు, డిసెంబర్ 16 : చిన్నకోదూరు మండల పరిధి రామునిపట్ల గ్రామంలోని మహిళలందరూ స్వశక్తితో ఎదిగేందుకు కృషి చెయ్యాలి. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్ పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో నాక్ సంస్థ సహకారంతో 30 రోజులు మహిళలకు కుట్లు నేర్చుకునే విధానంపై శిక్షణ కల్పించి. కుట్టుమిషన్లు అందజేయడం సంతోషకరమన్నారు. ఇలాంటి అవకాశంను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి ఇతరుల పైన ఆధారపడకుండా ఆర్థికంగా ఎదగాలి సమాజంలో అందరం నిత్య విద్యార్థులమేనని ఎంత నేర్చుకున్న. ఎంత తెలుసుకున్న. తక్కువే నాని గుర్తు చేశారు. మహిళలకు సౌకర్యార్థం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాక్ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ రాము, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీనివాస్, రజిత , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తమ పై కక్ష కట్టింది

తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 16 : గ్రామలలో అభివృద్ధి చేసిన పనులకు బిల్లులు వెంటనే అమలు చేయాలని నియోజకవర్గం మాజీ సర్పంచులు డిమాండ్ చేశారు. సోమవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయం లో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తమపై మొండిగా వివరిస్తుందని అని మండిపడ్డారు. కావాలని సర్పంచ్ లకు బిల్లులు రాకుండా ప్రభుత్వం నాటకాలు ఆడుతున్నారు. ఇలాంటి అక్రమ అరెస్టులకు భయపడేది లేదు మేము పనిచేసిన డబ్బులు మాకు ఇవ్వమని అడిగితే అక్రమ అరెస్టుల తమపై కక్ష సాధిస్తుందని సర్పంచ్ బిల్లులను వెంటనే చెల్లించాలి. చెల్లించకుంటే కలెక్టరేట్ ను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. మంత్రి సీతక్క ఇంటిని సీఎం రేవంత్ రెడ్డి ముట్టడిస్తామని హెచ్చరించారు.



## మూడు నెలల కనిష్టానికి నవంబర్ టోకు ద్రవ్యోల్బణం.. !

తొలి అడుగు, డెస్క్ : ఆహార ధాన్యాల ధరలు తగ్గుముఖం పట్టడంతో నవంబర్ టోకు ద్రవ్యోల్బణం మూడు నెలల కనిష్ట స్థాయి 1.89 శాతానికి తగ్గింది. దీంతో 2025 ఫిబ్రవరిలో ఆర్బీఐ తన రెపోరేట్ 0.25 శాతం తగ్గించవచ్చునని ఆర్థిక వేత్తలు అంచనా వేస్తున్నారు. అక్టోబర్ నెల హోల్ సేల్ ద్రవ్యోల్బణం 2.36 శాతంగా నమోదైంది. గతేడాది నవంబర్ హోల్ సేల్ ద్రవ్యోల్బణం 0.39 శాతం. ఈ ఏడాది ఆగస్టులో టోకు ద్రవ్యోల్బణం 1.25 శాతం. అక్టోబర్ ఆహార ద్రవ్యోల్బణం 13.54 శాతం ఉంటే, నవంబర్ నెలలో 8.63 శాతానికి పడిపోయింది. కూరగాయల ధరలు అక్టోబర్ నెలలో 63.04 శాతం కాగా, నవంబర్ నెలలో 28.57 శాతానికి తగ్గాయి. ప్రత్యేకించి బంగాళా దుంపల ధరలు 82.79 శాతంగా కొనసాగుతుండగా, ఉల్లిగడ్డల ధరలు 2.85 శాతం తగ్గాయి. ఫ్యుయల్ అండ్ పవర్ ద్రవ్యోల్బణం 5.79 శాతం నుంచి 5.83 శాతానికి పెరిగింది. తయారీ వస్తువుల ధరలు కూడా 1.50 శాతం నుంచి రెండు శాతం పెరిగాయి.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య శిబిరం



తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 16 : కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల పరిధిలోని అన్మాస్ పల్లి గ్రామంలో ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ మరియు జర్పుల రాధకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. డా. ఉప్పల అఖిల్ బృందం కామినేని హాస్పిటల్ సహకారంతో గ్రామస్థులు 255 మంది వైద్య పరీక్షలు చేయించుకుని తగిన మందులు తీసుకోవడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం వల్ల నిర్వాహకులకు మరియు వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ,ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ ,పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ ,కడ్తాల్ మండల మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్,వైస్ ఎంపీపీ బావాండ్లపల్లి ఆనంద్,జోగు విరయ్య, కృష్ణయ్య, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు మహేష్ యాదవ్,కంబాల రమేష్,ప్రేమ్ కుమార్,శ్రీను,కొప్పు కృష్ణ, పాండు, వగ్గు మహేష్, కృష్ణ, కిరణ్ పాల్గొన్నారు.

# సీపీఐ మాజీ మండల కార్యదర్శిని పరామర్శించిన గవ్వ వంశీధర్ రెడ్డి

తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 16 : హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన సిపిఐ మాజీ మండల కార్యదర్శి నానువాలా ప్రతాపరెడ్డి సతీమణి నానువాల భారతమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని ఈరోజు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారితో పాటు నరెడ్ల రాజు బుర్ర రమేష్ తదితరులు ఉన్నారు.



# ఘనంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

తొలి అడుగు, యాదాద్రి భువనగిరి, జిల్లా వలిగొండ, డిసెంబర్ : 16 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణానికి చెందిన వలిగొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మొదటి పుట్టినరోజు జరుపుకుంటున్నందుకు ప్రవీణ్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ వలిగొండ ముద్దుబిడ్డ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ముందుకు వెళ్తూ వలిగొండ మండల యూత్ కాంగ్రెస్ బలోపేత్తనానికి కృషి చేస్తానని అన్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా,సోషల్ మీడియా, తదితరులు నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.



# తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

**– రాష్ట్ర ఉద్యమ కళాకారుల కార్యదర్శి : యెల్ల పోశెట్టి**

తొలి అడుగు, యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ, డిసెంబర్: 16 యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్ 21న సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్ లింగంపల్లి, హైదరాబాదులో తెలంగాణ ఉద్యమ కళాకారుల ఆత్మగౌరవ రాష్ట్ర సదస్సు రాష్ట్ర కన్వీనర్ కళాకారుల విభాగం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు యెల్ల పోశెట్టి నాయకత్వాన జరుగుతున్నది. ఇందుకు గాను జిల్లా తెలంగాణ ఉద్యమకారు కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మన విన్నపాలన్ని తెలియజేస్తూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పదివేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి, అర్హులైన కళాకారులకు నెలకి 25 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలి. సాంస్కృతిక సారదులుగా 1000 మంది అర్హులైన వారికి ఉద్యోగాలు కల్పించాలి. ఇందిరమ్మ ఇండ్లలో 10% వాటా ఉద్యమ కళాకారులకు కేటాయించాలి.కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డును అందజేయాలి. ఇవి ప్రభుత్వం ముందు ఉంచి సాధించుకోవాల్సిన అంశాలు. వీటి సాధనకు అందరం కళాకారుల కవాతు నిర్వహిద్దాం. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి గారలు కళాకారుల రాష్ట్ర సదస్సులో విజయవంతం చేయమని పిలుపునిచ్చియున్నారు. ఇందుకు రాష్ట్ర కమిటీ మొత్తం పనిచేస్తున్నది. రాష్ట్రం నలుమూల నుండి కళాకారులను హైదరాబాద్ కు కదిలించడానికి ప్రత్యేక శ్రద్ధ వహించి ఉద్యమ కారులంతా ప్రయత్నాలు చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా, యాదాద్రి భువనగిరి జిల్లాల నుండి అధిక సంఖ్యలో కళాకారులు, కళారూపాలు ప్రదర్శించే విధంగా మనం చూడాలి.ఇప్పటికే వలిగొండలో మనవాళ్ళు ప్రయత్నం చేస్తున్నారు. జిల్లా స్థాయి సమావేశం ఈసారి వలిగొండలోనే నిర్వహించడానికి మన జిల్లా ఇన్చార్జి రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న, జిల్లా అధ్యక్షులు గంధమల్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు 17.12.2024న జరుగు సమావేశానికి వివిధ స్థాయిల కమిటీ సభ్యులందరూ సకాలంలో చేరుకొని సమావేశాన్ని విజయవంతం చేయాలి.

# ఎలిమినేటి జంగారెడ్డికి సన్మానం



తొలి అడుగు, యాదాద్రి భువనగిరి, జిల్లా వలిగొండ, డిసెంబర్ :16 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పడిన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రెస్ క్లబ్ వలిగొండకార్యాలయంలోసోమవారం ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డిని ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేయడం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు. అనంతరం కమిటీ సభ్యులను ఏజేఆర్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షుడు బాలగోని హనుమంతు గౌడ్, ఉపాధ్యక్షుడు కుమారస్వామి, మీడియా ప్రతినిధి సంగిశెట్టి క్రిస్టఫర్, సభ్యులు సుదర్శన్ బొడిగే సుదర్శన్, దేశపాక కృష్ణస్వామి, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, కెసిఆర్ ఫౌండేషన్ సభ్యుడు సాయి, జర్నలిస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.79 వేల దిగువకు బంగారం.. రెండు సెషన్లలో రూ.4500 తగ్గిన వెండి..!

తొలి అడుగు, డెస్క్ : వరుసగా రెండో సెషన్‌లో బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.1,150 క్షీణించి రూ.78,350లకు చేరుకున్నది. శుక్రవారం 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.79,500 వద్ద ముగిసింది. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.1,150 నష్టంతో రూ.77,950 వద్ద ముగిసింది. గత రెండు సెషన్లలో కిలో వెండి ధర రూ.4,500 తగ్గితే, తాజాగా సోమవారం రూ.300 పతనమై రూ.92,500లకు చేరుకున్నది. శుక్రవారం కిలో వెండి ధర రూ.92,800 వద్ద స్థిర పడింది. మార్కెట్లో అనిశ్చితికి తోడు అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైనప్పటి నుంచి బంగారం ధరలు దిగి వస్తున్నాయి. మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్ (ఎంసీఎక్స్)లో ఫిబ్రవరి డెలివరీ తులం బంగారం ధర రూ.143 పతనమై రూ.77,279లకు చేరుకున్నది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో తులం బంగారం ధర రూ.76,904–రూ.77,295 మధ్య తచ్చాడింది. కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.319 పెరిగి రూ.91,320 వద్ద నిలిచింది. ఇక అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం 2.70 డాలర్లు వృద్ధి చెంది, 2,678.50 డాలర్లు పలికింది. కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ వెండి ధర 31.11 డాలర్ల వద్ద స్థిర పడింది.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు దరఖాస్తుదారులు సహకరించాలి: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జగన్

తొలి అడుగు, అమనగల్ డిసెంబర్ 16 : కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 6గ్యారెంటీ పథకాల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని . ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శ్ నగర్ కాలనీ లో ఇంటింటికీ వెళ్లి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే చేపట్టారు. దరఖాస్తుదారులు సర్వే అధికారులకు సహకరించాలన్నారు. ఆమనగల్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెల్గమల్ల జగన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వస్పుల మానయ్య, ఉన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ నెంబర్లు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అబ్దుల్ అలీమ్ నాజర్ మహేష్ కాలనీవాసులు పాల్గొనడం జరిగి



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం.

**- క్రీడా స్ఫూర్తితో సాగాలి - రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**

తొలిఅడుగు, పాల్వంచ, డిసెంబర్ 16 : క్రీడల్లో గెలుపు ఓటములు సహజం. క్రీడా స్ఫూర్తితో సాగాలని, తిరిగి విజయం కోసం ప్రయత్నించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సి.ఎం. కప్ - 2024 జిల్లా స్థాయి క్రీడలు నేటి నుండి 20 తేది వరకు కొనసాగనున్నాయి. కొత్తగూడెం ప్రగతి మైదాన లో సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ జిల్లా స్థాయి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అతిధిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ... మానవ జీవితంలో క్రీడలు ఎంతో అవసరమనీ, శరీర ధృఢత్వానికి మానసికోల్లాసానికి ఎంతగానో




ఉపకరిస్తాయని కొత్వాల అన్నారు.

**క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తున్న కలెక్టర్, ఎస్. పి - కొత్వాల**

క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీసి, వారిని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దేలా జిల్లా కలెక్టర్ జితేష్.వి. పాటిల్, ఎస్. పి. రోహిత్ రాజ్‌లి ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని, వారు అభినందనీయులని కొత్వాల కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ ఎం. పరంధామరెడ్డి, ఒలంపిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జి. యుగంధర్ రెడ్డి, కె. మహిధర్, వై. వెంకటేశ్వర్లు, రాజేంద్రప్రసాద్, జిల్లా కు చెందిన ఫిజికల్ డైరెక్టర్లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# డిల్లీలో బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డును అందుకున్న గుర్రాల శ్రీనివాస్



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 16 : డా. బి.ఆర్.అంబేడ్కర్ నేషనల్ అవార్డు - (2024) అవార్డును ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ అందుకున్నారు.ఈ అవార్డును కాన్సీరాం సోదరి జి కాన్షిరాం ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్, బి బి స్వరన్ కౌర్ తో కలసి అవార్డు సెలెక్షన్ కమిటి నేషనల్ చైర్మన్ బీ ఎస్ ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అవార్డును గుర్రాల శ్రీనివాస్ కు అందజేశారు.

# సేవా రత్న జాతీయ అవార్డు అందుకున్న కుంభాల రవీందర్

**- అవార్డుతో అభినందించిన నల్ల రాధాకృష్ణ**

తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 16 : నేషనల్ అవార్డు 2024 సంవత్సరానికి కన్స్యూమర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కుంభాల రవీందర్ ఎంపికైనట్లు నల్ల రాధాకృష్ణ తెలిపారు. డిసెంబర్ 15 వ తేదీన దేశ రాజధాని న్యూ ఢిల్లీలో జరిగే బహుజన సాహిత్య అకాడమి 17వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా అవార్డును అందజేయనున్నట్లు డిసెంబర్ 8 న ప్రకటించిన విషయం తెలిసిందే. ఈమేరకు బహుజన సాహిత్య అకాడమీ వారి ఆహ్వానం మేరకు 15న న్యూ ఢిల్లీలోని ఆంధ్ర అసోసియేషన్ ఆడిటోరియంలో నిర్వహించిన నేషనల్ కాన్ఫరెన్స్ కు హాజరైన కుంభాల రవీందర్ బి ఎస్ ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ఈ అవార్డుకు నన్ను ఎంపిక చేసినందుకు బి ఎస్ ఏ జాతీయ అధ్యక్షులు రాధాకృష్ణ, సెలక్షన్ కమిటీ గుర్రాల శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ అవార్డు పొందడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని భవిష్యత్ లో మరింత



బాధ్యతయుతంగా పని చేస్తానని తెలిపారు.

సమాజంలో జరిగే అవినీతి, కల్తీ, నిత్యవసర వస్తువులపై, పేద ప్రజలను దోపిడీకి గురిచేసే వారికి అడ్డుకట్ట వేయడంతో పాటు ప్రజలకు అర్థమయ్యే రీతిలో చైతన్య కార్యక్రమాలు చేస్తామన్నారు.తదనంతరం సెలక్షన్ కమిటీ గుర్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ తన నిజజీవతంలో జరిగిన సంఘటన సమాజంలో అగ్ర వర్ణాలు అణిచివేత గురి చేయడంతో దుబ్బాక మండలం పెద్ద చీకోడ్ గ్రామానికి చెందిన కంబాల రవీందర్ పీపుల్స్ వార్ పార్టీలో చేరి, సుమారు 10 ఏళ్ళకు పైగా అంకిత భావంతో పార్టీకి పని చేశారాన్నారు.

ఆ తర్వాత ప్రభుత్వ ఆదేశాల మేరకు జనజీవన స్రవంతిలో కలిశాడనీ,నేటి సమాజంలో పీడిత ప్రజలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో స్వతహాగా అనేక కార్యక్రమాలపై అవగాహన చేపట్టడం సంతోషకరమని వినియోగదారుల రక్షణ చట్టాలపై ప్రజలకు అవగాహన చేపట్టడంతో పాటు న్యాయం చేయాలనే దృక్పథంతో పని చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు.

# ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు



తొలి అడుగు, చిన్నకోడూరు, డిసెంబర్ 16 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా నాయకులు రామునిపట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో గ్రామంలో ఇంటింటి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కవిత కమిటీ మెంబర్లు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమం లో సిద్ధిపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వాసరి మల్లేష్ మాట్లాడుతూ నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది అర్హులైన అందరికీ కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుందని ఈ కార్యక్రమంలో చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామునిపట్ల గ్రామ ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ కట్కూరి బాబు ,పంతం రాజశేఖర్, బొల్లం కుమార్ పాల్గొనడం జరిగింది.

# ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం లో నాణ్యతమైన భోజనం హాస్టల్లో

**- మామిడల స్రవంతి ఎన్ ఎస్ యు ఐ సోషల్ మీడియా చైర్మెన్**

తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 16 : ఈ రోజు సిద్దిపేట జిల్లాలోని మిట్టపల్లి గురుకుల సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ ని సందర్శించిన తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పాల్గొనడం జరిగింది. అదే విధంగా వారితోపాటు సీనియర్ నాయకుడు మార్క సతీష్ గౌడ్ కూడా పాల్గొనడం జరిగింది. వీరితో పాటు సిద్దిపేట జిల్లా సోషల్ మీడియా చైర్మెన్ మామిడాల స్రవంతి పాల్గొని అక్కడున్నటువంటి విద్యార్థులతో మాట్లాడడం జరిగింది అక్కడ ఉన్నటువంటి సమస్యలను కూడా అడిగి తెలుసుకోవడం జరిగింది. మరియు పిల్లలతో భోజనం చేసిన స్రవంతి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పిల్లలకు మంచి నాణ్యమైన భోజనాన్ని అందించే విధంగా ఎప్పుడు తోడ్పడుతాడని ఆమె అనడం జరిగింది. పిల్లల విషయంలో పోషకాహార లోహం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అదేవిధంగా పిల్లలకు ఏలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా పోషకాహార విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని పిల్లల యోగక్షేమాలే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ తోడ్పడుతుందని చెప్పడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అనేది పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పిల్లలకు అన్ని రకాల సమస్యలను తీరుస్తుందని పిల్లలు ఎలాంటి అధర్యన్ని కొలుపో కూడదని చెప్పడం జరిగింది. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో హాస్టల్లో పిల్లలకు నాణ్యతమైన భోజనం లేక అనేకమంది చనిపోయిన సందర్భం మనకనిపించిందని కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత పిల్లలకు ఎలాంటి



ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకుపోయే ప్రభుత్వమే మన కాంగ్రెస్ ప్రభుత్వం అని మన ఇందిరమ్మ రాజ్యం అని మామిడాల స్రవంతి అనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారున్నారు.

## ప్రతీ కార్యకర్త గజ్వేల్ బయలుదేరుదాం

– మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా,డిసెంబర్ 16 బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రేపు ఉదయం 10 గంటలకు గజ్వేల్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత లగచర్ల రైతుల పట్ల అరెస్టు చేసి థర్డ డిగ్రీ ప్రయోగించి మూర?ంగా కర్కషంగా వ్యవహరించిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ లగచర్ల రైతులను వెంటనే జైలు నుండి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రేపు ఉదయం 10 గంటలకు గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతిపత్రం అందజేసే కార్యక్రమం ఉంది. కావున ఇదే పిలుపుగా భావించి గౌరవ బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయగలరని బి ఆర్ ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ రేపు జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.


## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షున్ని పరామర్శించిన గవ్వ వంశీధర్ రెడ్డి

తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 16 హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన కోహెడ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముంజ శివ సాయి గౌడ్ గారి తాతగారైన ముంజ రాజయ్య గౌడ్ ఇటీవల మరణించగా వారి కుమారులు సత్యనారాయణ వెంకటస్వామి రమేష్ ఈరోజు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఆయన వెంట శ్రీరాములపల్లి మాజీ సర్పంచ్ ముంజ మంజుల శ్రీనివాస్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు వేముల వీరస్వామి, మాజి ఏఎంసి డైరెక్టర్ వెంకట్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, రమణ తదితరులు ఉన్నారు.




## వంకవరిగూడెం గ్రామస్తుడి సేవా మనసు

జీలుగుమిల్లి (తొలి అడుగు) డిసెంబర్ 16 : ఏలూరు జిల్లా: జీలుగుమిల్లి మండలం వంకవరిగూడెం గ్రామంలోని రహదారి ఇరువైపులా పిచ్చి మొక్కలు తుప్పల తో నిండిన రోడ్డు ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తుండడంతో భారీ చెత్త మొక్కలను గ్రామానికి చెందిన సత్యవరపు ప్రసాద్ తన స్వంత ఖర్చుతో తొలగించారు. గ్రామ పరిసరాల అభివృద్ధికి తన వంతు కృషి చేసిన ప్రసాద్ సేవా మనసు అందరిని ఆకట్టుకుంది. గ్రామ రహదారిపై వృద్ధి చెందిన చెత్త మొక్కల సమస్యను గమనించిన ప్రసాద్, చెత్తను తొలగించే పనితానే స్వయంగా చేపట్టి అందరికీ ఆదర్శంగా నిలిచారు. గ్రామస్తులకు ఆదర్శం తన స్వంత ఖర్చుతో గ్రామాభివృద్ధికి కృషి చేసిన ప్రసాద్ ఇతర గ్రామస్తులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు. తన సామాజిక బాధ్యతను గుర్తించి గ్రామాభివృద్ధికి కృషి చేసిన ప్రసాద్ కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



## స్టేట్ లెవెల్ కి గురువు శిష్యుడు సెలెక్ట్



తొలిఅడుగు, జనగామ, డిసెంబర్ 16 : 15నబాక్సింగ్ హాల్, హన్మకొండ లో నిర్వహించిన జిల్లా స్తాయి బాక్సింగ్ ఛాంపియన్షిప్ లో జనగాం జిల్లా కు చెందిన అబ్బాస్ టైక్వాండో అండ్ బాక్సింగ్ అకాడమీ. మాస్టర్ అబ్బాస్ 86 కేజీల విభాగంలో టీ. ప్రణయ్ అండర్ 60 కేజీల విభాగంలో, సెలెక్ట్ కావడం జరిగింది. మాస్టర్ అబ్బాస్ మాట్లాడుతూ ఎంతో ఆనందంగా ఉందని ఒకేసారి నేను నా శిష్యుడు ప్రణయ్ బాక్సింగ్ లో రాష్ట్రస్థాయి కి సెలెక్ట్ కావడం జరిగింది. అందులో కూడా మంచిగా ఫైట్ చేసి నేషనల్ కి సెలెక్ట్ కావాలని ఆశిస్తున్నాను. ఈనెల 22, 23 డిసెంబర్ రోజున హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్తాయి బాక్సింగ్ పోటీల లో పాల్గొంటున్నాము అని తెలియజేశారు.

## భారత్ ఎదురీత

తొలిఅడుగు, బ్రిస్బేన్: బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ(బీజీటీ) సిరీస్‌లో కీలమైన మూడో టెస్టులో ఆస్ట్రేలియా, భారత్ ఆసక్తికర పోరును వరుణుడు నీడలా వెంటాడుతున్నాడు. మూడో రోజు సోమవారం పలుమార్లు వర్షం అంతరాయం కల్గించడంతో పూర్తి ఆట సాధ్యపడలేదు. వర్షాభావ పరిస్థితులను తమకు అనుకూలంగా మలుచుకున్న ఆస్ట్రేలియా..భారత్‌పై ఒత్తిడి అంతకంతకు పెంచేందుకు ప్రయత్నించింది. పలుమార్ల అంతరాయం తర్వాత ఆట ముగిసే సరికి టీమ్‌ఇండియా 4 వికెట్ల నష్టానికి 51 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్(33 నాటౌట్), కెప్టెన్ రోహిత్‌శర్మ(0 నాటౌట్) క్రీజులో ఉన్నారు. యశస్వి జైస్వాల్(4), గిల్(1), కోహ్లీ(3), పంత్(9) ఘోరంగా విఫలమయ్యారు.

స్టార్క్(2/25) రెండు వికెట్లతో రాణించగా, కమిన్స్(1/7), హాజిల్‌వుడ్(1/17) ఒక్కో వికెట్ తీశారు. చేతిలో 6 వికెట్లు ఉన్న టీమ్‌ఇండియా ప్రస్తుతం 394 పరుగుల వెనుకంజలో కొనసాగుతున్నది. ఈ మ్యాచ్‌లో కనీసం 246 పరుగులు చేస్తే తప్పా..భారత్ ఫాలోఆన్ తప్పించుకోలేదు. అంతకుముందు ఓవర్‌నైట్‌స్కోరు 405/7తో తొలి ఇన్నింగ్స్‌కు దిగిన ఆసీస్ 445 పరుగులకు ఆలౌటైంది. ఓవర్‌నైట్ బ్యాటర్ అలెక్స్ క్యారీ(70) అర్ధసెంచరీతో ఆకట్టుకున్నాడు. బుమ్రా(6/76) ఆరు వికెట్లతో విజృంభించగా, సిరాజ్‌కు రెండు ఆకాశ్‌దీప్, నితీశ్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ఈ సిరీస్‌లో ఆరు వికెట్ల ప్రదర్శన కనబర్చడం బుమ్రాకు ఇది రెండోసారి. ఈ క్రమంలో ఆసీస్ గడ్డపై 50 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు.

బ్యాటింగ్ ధమాల్:

గబ్బా పిచ్‌పై ఆసీస్ బ్యాటర్లు పోరాట పటిమ కనబర్చిన చోట భారత బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు. ఆసీస్ పేస్ త్రయం స్టార్క్, హాజిల్‌వుడ్, కమిన్స్ పదునైన పేస్ ధాటికి టీమ్‌ఇండియా 44 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది. స్టార్క్ ఇన్నింగ్స్ తొలి ఓవర్ రెండో బంతికి జైస్వాల్..మార్ష్‌కు క్యాచ్ ఇచ్చి తొలి వికెట్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత మూడో ఓవర్‌లో స్టార్క్ ఔట్‌సైడ్ ఆఫ్‌సైడ్ బంతిని ఆడిన గిల్..మార్ష్ సూపర్ క్యాచ్‌తో పెవిలియన్ చేరాడు. భారీ ఆశలు పెట్టుకున్న కోహ్లీ మరోమారు ఉసూరుమనిపించాడు. హాజిల్‌వుడ్ ఊరించే బంతిని డ్రైవ్ ఆడబోయిన కోహ్లీ.. కీపర్ క్యారీకి క్యాచ్ ఇచ్చి నిరాశగా వెనుదిరిగాడు. పలుమార్లు వర్షం అంతరాయంతో ఏకాగ్రత దెబ్బతిన్న పంత్..కమిన్స్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. అంతోఇంతో రాహుల్ మినహా ఎవరూ చెప్పుకోదగ్గ ఆటతీరు కనబర్చలేదు.

సంక్షిప్త స్కోర్లు

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: 445 ఆలౌట్(హెడ్ 152, స్మిత్ 101, బుమ్రా 6/76, సిరాజ్ 2/97),

భారత్ తొలి ఇన్నింగ్స్: 51/4(రాహుల్ 33 నాటౌట్, పంత్ 9, స్టార్క్ 2/25, కమిన్స్ 1/7)

